విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

శనివారం 12 అక్టోబరు, 2024. 4 పేజీలు

కృష్ణపట్నం పోర్టులో ఘనంగా వాహన పూజ

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : అదాని కృష్ణపట్నం పోర్టులో ఘనంగా వాహన పూజ శుక్రవారం ఘనంగా వాహనాలకు పూజ నిర్వహించారు. దుర్గాష్టమి సందర్భంగా అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ ఆధ్వర్యంలో కృష్ణపట్నం పోర్టుపరిపాలన భవన ప్రాంగణంలో వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను పంపిణీ చేయడం జరిగింది. వాహన వినియోగంలో ఎటువంటి విఘ్నాలు కలగకుండా దుర్గాష్టమి నాడు ప్రత్యేకపూజలు చేయడం ఆనవాయితీ అందులో భాగంగానే ఆదాని కృష్ణపట్నం పోర్టులను వాహనాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోర్ట్ వాహన ఇంచార్జ్ గోపికృష్ణ పుచ్చలపల్లి శ్రీనివాసులు, జిరాజేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి మట్టి అమ్మకాల జోరు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు :సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండలం, మరుపూరు గ్రామ చెరువు నుండి లేఔట్లకు అక్రమంగా మట్టితరలిస్తూ, సొమ్ము చేసుకుంటున్న సోమిరెడ్డి. సోమిరెడ్డిలే ఔట్లకు మట్టి అమ్ముకుంటూ, గ్రామ అవసరాలకు అంటూ, బుకాయిస్తున్న నేపథ్యంలో సాక్షాత్తు సోమిరెడ్డి లేఔట్లకు మట్టి తరలిస్తూ, సొమ్ము చేసుకుంటున్న సాక్ష్యాధారాలను గూగుల్ లొకేషన్ ఫోటోలతో సహా సమర్పిస్తున్న అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు. సోమిరెడ్డి ప్రజలను గాలికి వదిలేసి, సర్వేపల్లిలో గ్రామ, గ్రామాన మట్టి, గ్రావెల్, ఇసుక అమ్మకాలతో బిజీబిజీగా ఉన్నాడు. సోమిరెడ్డి కాసుల కక్కుర్తితో గ్రామాలలో ఎక్కడ చూసినా భారీ గుంతలతో రూపురేఖలు మారిపోతున్నాయి. సోమిరెడ్డి పుణ్యమా అని చెరువులలోకి రావలసిన నీరు, మట్టి తవ్విన గుంతలకే సరిపోతాయని తీవ్ర రైతులు ఆందోళన చెందుతున్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో స్మశానాలకు, ఇళ్లకు మట్టి తోలి లెవెలింగ్ చేస్తున్నామని సోమిరెడ్డి కలరింగ్ ఇస్తూ, లేఔట్లకు అమ్ముకోవడం ఏమిటని బహిరంగంగానే ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామాలలో అక్రమంగా మట్టి తరలింపులో తమ పాత్ర ఏమీ లేదని, సోమిరెడ్డి,సోమిరెడ్డి కొడుకు లేఔట్ల యజమానులతో బేరం మాట్లాడుకొని, తాము ట్రాక్టర్లు మాత్రమే కిరాయికి పంపుతున్నామన్నారు.

నగర ప్రజలకు తాగునీటి కొరత లేకుండా చర్యలు: నారాయణ

విశాలాంధ్ర-నెల్లూరు: నెల్లూరు నగర ప్రజలకు తాగునీటిని అందించే మహమ్మదాపురం పంపింగ్ స్టేషన్‌కు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. భారీ వర్షం ఈదురు గాలులకు ట్రాన్స్ఫార్మర్లు దెబ్బతిన్న పొదలకూరు మండలం మహమ్మదాపురంలోని తాగునీటి సరఫరా కేంద్రంను మంత్రి నారాయణ శుక్రవారం సందర్శించారు. మెగా వాటర్ ప్లాంట్ మొత్తాన్ని కలియతిరిగి దెబ్బతిన్న ట్రాన్స్ఫార్మర్లు, మోటార్ల రిపేరు గురించి పబ్లిక్ హెల్త్ ఎస్ఈ మోహన్‌ను వివరాలడిగారు. అక్కడినుండే మెగా ప్రాజెక్టు డైరెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి పని తీరు మార్చుకోవాలంటూ హెచ్చరించి, యుద్ధ ప్రాతిపదికన రిపేర్లు పూర్తిచేసి నెల్లూరు నగరానికి వెంటనే మంచినీరు అందించే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో 550 కోట్ల రూపాయల వ్యయంతో నగర ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించామన్నారు. రాబోయే 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకున్ని పొదలకూరు మండలం మహ్మదాపురం వద్ద పంపింగ్ స్టేషన్ ను నిర్మించామన్నారు. అయితే బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షం, ఈదురు గాలులకు ట్రాన్స్‌ఫార్మర్ పేలడంతో నెల్లూరు నగరానికి తాగునీటి సరఫరా ఆగిపోయిందన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే వాస్తవాలు తెలుస్తాయని ముఖ్యమంత్రి తరచూ చెప్తుంటారని, ఆ మేరకు మెగా వాటర్ ప్రాజెక్టును సందర్శించామన్నారు. రెండు మోటార్లు ఏర్పాటు చేసినప్పటికీ, కేవలం ఒక మోటారు తోనే పంపింగ్ జరుగుతున్నట్లుగా తెలిసిందన్నారు. గత ప్రభుత్వంలో మెయింటెనెన్స్ కు నిధులు మంజూరు చేయకపోవడంతో రిపేర్లు చేయించలేదని అధికారులు తన దృష్టికి తెచ్చారన్నారు. పూర్తిస్థాయిలో ట్రాన్స్ఫార్మర్లను, మోటార్లను తక్షణమే రిపేర్లు చేయించాలని ఆదేశించామన్నారు. అదేవిధంగా నెల్లూరు నగరంలో 550 కోట్ల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశామని , ఐదు శాతం పెండింగ్ పనులు చేయించలేక నిలిపివేశారన్నారు. వీటికి నిధులు మంజూరు చేసి తొందరలో పూర్తి చేస్తామన్నారు. నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు శక్తి వంచన లేకుండా చేస్తామన్నారు. అదేవిధంగా ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బ్యాంక్ తో నిధులు మంజూరు చేయించి, అమృత్ పథకం ద్వారా రాష్ట్రంలోని 120 మున్సిపాలిటీలలో నిరంతర త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోవు రెండు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి బాట పట్టిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ మోహన్, మెగా వాటర్ ప్రాజెక్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు మంత్రి నారాయణ

దసరా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-నెల్లూరు: రాష్ట్రంలోని ప్రజలందరికీ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి పొంగూరు నారాయణ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయ దశమి అంటే విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరు కూడా కష్ట సుఖాలను అధిగమించి విజయం వైపు అడుగులేసేలా ఆ దుర్గామాత ఆశీస్సులతో ముందుకు సాగాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి విజయ దశమి శుభాకాంక్షలు తెలిపారు.

ముద్దుమూడిలో క్షుద్ర పూజల కలకలం

విశాలాంధ్ర-మనుబోలు మనుబోలు మండలం ముద్దుమూడి శివాలయంలో క్షుద్ర పూజలు గురువారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గుర్తుతెలియని దుండగులు విగ్రహాన్ని ధ్వంసం చేసి వెళ్లారు. అంతేకాకుండా ఆలయంలో పూజలు చేసిన నిమ్మకాయలు, బాక్స్‌లో పంచా మృతాలు ఆలయంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు క్షుద్ర పూజలు చేసినట్లుగా గ్రామస్తులు ఆరోపణలు చేస్తున్నారు. విగ్రహ ధ్వంసం ఆలయ ప్రాంగణం చిన్నాభిన్నంగా వుంది. ఎవరో గుర్తుతెలియని దుండగులు రాత్రి దేవాలయంలో ప్రవే శించి ఈ బీభత్సం సృష్టించారని గ్రామంలో చర్చించుకుం టున్నారు. ఎస్సై రాకేష్ సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

జిల్లా ప్రజలకు ఆనం శుభాకాంక్షలు

విశాలాంధ్ర-నెల్లూరు: రాష్ట్రంలోని ప్రజలందరికీ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయన ఒక ప్రకటనలో ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని, జగన్మాత ఆశీస్సులతో అందరూ సిరి సంపదలు,అష్ట ఐశ్వర్యాలతో ఆయురా రోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండి దుష్ట శక్తులపై విజయం సాధించి విజయవంతంగా రాష్ట్రాన్ని పరిపాలించే శక్తియుక్తులు ప్రసాదించాలని, ఈ విజయదశమి అందరికి ఎనలేని విజయాలు అందించాలని మంత్రి అభిలషించారు.

కలెక్టర్ దసరా శుభాకాంక్షలు

విశాలాంధ్ర-నెల్లూరు: విజయదశమి అంటే విజయానికి ప్రతీక అని, జిల్లా ప్రజలందరికి ఈ విజయదశమి సరికొత్త విజయాలు అందించాలని కలెక్టర్ ఆనంద్ ఆకాంక్షించారు. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ ఒక ప్రకటనలో ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు చేరవేస్తూ, అన్ని రంగాల్లో జిల్లాను ముందంజలో నిలిపేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమని, కష్టపడి పనిచేస్తే ఫలితాలు కూడా మంచిగా ఉంటాయని, ప్రజలందరూ ఈ స్ఫూర్తితో జీవితంలో ముందుకు సాగాలన్నారు. అమ్మవారి ఆశీస్సులు జిల్లా ప్రజలపై పుష్కలంగా ఉండి అందరూ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలకు జాయింట్ కలెక్టర్ కార్తీక్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

నిత్యావసరాల ధరలు నియంత్రణకు చర్యలు: కలెక్టర్

విశాలాంధ్ర- నెల్లూరు: నిత్యావసర సరుకుల ధరలు నియంత్రించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తిన కార్తీక్ తెలిపారు. శుక్రవారం నగరంలోని నవాబ్ పేట రైతు బజారులో వినియోగదారులకు తక్కువ ధరకు వంట నూనెలు అందించే కౌంటర్ ను రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తో కలిసి జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన బి పి టి రకం బియ్యం, కందిపప్పు, పామాయిల్, సన్నవర్ ఆయిల్ తక్కువ ధరకు అందించేందుకు జిల్లా లో 18 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. వీటి ద్వారా కందిపప్పు కేజీ 150 /-, బి పి టి రకం స్టీమ్ రైస్ కేజీ 45 /-, రా రైస్ కేజీ 47 /- లతో పాటు నేటి నుండి పామాయిల్ లీటర్ 110/-, సన్వర్ ఆయిల్ లీటర్ 124/- లకు విక్రయిస్తున్నామన్నారు. ఒక్కో రేషన్ కార్డు పై 3 లీటర్ల పామోలిన్, ఒక లీటర్ సన్నవర్ ఆయిల్ అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా టమోటాలను కేజీ 42/- ఉల్లిపాయలు కేజీ 32/- రూపాయలకు అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా ప్రజలను కోరారు. రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పౌర సరఫరాల వ్యవస్థను పటిష్టం చేసి ప్రజలకు నిత్యవసరాలను సరసమైన ధరలకు అందించేందుకు ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి సమిష్టిగా కృషి చేస్తున్నారన్నారు. రేషన్ షాపులను పటిష్టం చేసి, బహిరంగ మార్కెట్లో ధరలను నియంత్రించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటరమణ, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత పాల్గొన్నారు.

సహ చట్టానికి 19 ఏళ్లు:లోక్‌సత్తా నేత

విశాలాంధ్ర-కావలి :సమాచార హక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి అవినీతి ని నియంత్రించాలని లోక్సత్త ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం మాలకొండారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు .. ప్రజా స్వామ్యం లో అధికారం సొమ్ము ప్రజల దని పాలనా సమాచార హక్కు ప్రజల ప్రాథమిక హక్కు అని పోరాడి సాధించుకున్నారు. 12-10- 2005 లో కేంద్ర ప్రభుత్వం ఈ సహా చట్టాన్ని తీసుకొరావడం జరిగింది అన్నారు. ఈ చట్టం అమలు చేసి 19 సంవత్సరాలు అయిందని తెలిపారు ఈ సహ చట్టం ప్రకారం సెక్షన్ 4 , 1 ప్రకారం ప్రతి ప్రభుత్వ కాత్యాలయం దగ్గర17 అంశాల సమాచారాన్ని అందుబాటులో ఉంచాలన్నారు. అడిగిన సమాచారాన్ని పోరులకి 30 రోజుల్లో ఇవ్వాలన్నారు నిర్లక్ష్యం చేసిన జాప్యం చేసిన 250 నుండి 25000 ల రూపాయల వరకు అపరాధ రుసుము వేయొచ్చు అన్నారు. ఈ చట్టం అమలు జరపడం వలన పరిపాలన లో పారదర్శకత్వం ఏర్పడి అవినీతిని నియంత్రించి ప్రజలకు మెరుగైనరు. సేవలు అందుతాయన్నారు. ప్రజలు ప్రజాస్వామిక వాదులు పౌర సంస్థలు ప్రజాప్రతినిధులు అధికారులు ఈ చట్టంపై ప్రజలలో అవగాహన కల్పించి పటిష్టంగా అమలు చేయాలని కోరారు.

మర్రిపాడు ఎస్సైని కలిసిన శేషం సుదర్శన్

విశాలాంధ్ర-నెల్లూరు: నెల్లూరు జిల్లా మర్రిపాడు మండల ఎస్సై కాసుల శ్రీనివాసరావుని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం సుదర్శన్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు, మహిళలకు సంబంధించిన విషయాల్లో పటిష్టమైన భద్రత కల్పించాలని అనడంతో పాటు గ్రామాలలో అక్రమ మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని అలాగే ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పాలరఘు మహిళా నాయకులు జయప్రద, సుజాత తదితరులు పాల్గొన్నారు.

శ్రీ శ్రీ శ్రీ మాతా పరమేశ్వరి ఆలయ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-ముత్తుకూరు: మండల కేంద్రంలోని అరుంధతి వాడ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ మాతా పరమేశ్వరి ఆలయ పనులను గ్రామస్తులు ప్రారంభించారు. శుక్రవారం బోరు పండ్లను మండల టిడిపి కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి, షఫీ ఉల్లా, బోలిగర్ల శ్రీను, మనీ సర్పంచ్ ఊదురు లక్ష్ములు పూజలు నిర్వహించి బోరు పనులను ప్రారంభించారు. ఇప్పటికే టిడిపి నాయకుల సహకారంతో ఆలయ స్థలంలో మట్టితో లెవలింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అరుదు తీయవాడ యువకులు మాట్లాడుతూ అమ్మవారి ఆలయ నిర్మాణం శంకుస్థాపన కార్యక్రమం ఈనెల 27న జరుగుతుందని అందులో భాగంగానే ప్రస్తుతం భూమి లెవలింగ్ తో పాటు, ఆలయ నిర్మాణానికి అవసరమైనటువంటి నీటి సరఫరా కొరకు తొలుత బోరు పనులు చేయడం జరుగుతుందని వారు తెలిపారు. బోరును పంచాయతీ నిధులతో వేయిస్తున్నట్టు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుంధతి వాడ యువకులు పాల్గొన్నారు.

దుర్గాదేవి అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండల కేంద్రంలోని కోదండరామపురం లో ఉన్న దసరా చావడిలో గురువారం రాత్రి అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సాయి కుమార్ శర్మ ప్రత్యేక పూజలు అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయ దాతలుగా సాలా పక్షి సుబ్రహ్మణ్యం సురేఖ దంపతులు వ్యవహరించారు.

కొలనుకుదురులో గ్రామసభ

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం కొలను కుదురు గ్రామంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్పి చినరాయ దు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు గత ఐదేళ్లలో జరిగిన పనుల వివరాలు వెల్లడిస్తున్న సమయంలో టిడిపి నాయకులు గత ప్రభుత్వ హయాంలో జరిగిన నౌకలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేయడంతో పాటు ఉపాధి కూలీల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై విచారణ జరిపి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఉపాధి కూలీలు ఇల్లు ప్లాట్ల మంజూరు పై పెద్ద ఎత్తున జరిగాయని ఆరోపించారు. అందుకు అధికారులు స్పందించి పనులు మరల చేయిస్తామని హామీ ఇచ్చారు. అందుకు టిడిపి నేత కసిరెడ్డి సునీల్ రెడ్డి రికవరీ కచ్చితంగా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకట రమణయ్య, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంగా తుమ్మలపెంట రోడ్డు నిర్మాణ పనులు

ఎమ్మెల్యే పనితీరుపై హర్షం వ్యక్తం చేస్తున్న తీర ప్రాంత ప్రజలు

విశాలాంధ్ర-కావలి రూరల్: దశబ్దాల కల తీర ప్రాంత ప్రజలకు అవిరైన ఆశలకు కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అవిరైన ఆశలకు ఊపిరి పోస్తున్నారు. ఎన్నికలలో భాగంగా ఆ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీకి కట్టుబడి శరవేగంగా రోడ్డు నిర్మాణ పనులు చేపిస్తూ కావలి తీర ప్రాంత ప్రజల అభిమానం పొందుతున్నారు. సుమారు 70కి పైనే గ్రామాల ప్రజలు నిత్యం తుమ్మలపెంట రోడ్డు ద్వారా బ్రతుకుతెరువు కోసం రాకపోకలు సాగిస్తుంటారు. ఆ రోడ్డు ద్వారా ప్రయాణించాలంటేనే ప్రజలు హడలిపోయేవారు. నరకయాతన పడుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడేవారు. ఈ రోడ్డు ద్వారా అన్ని గ్రామాలకు కనెక్టివిటీ ఉండటంతో ప్రతిరోజు వందలాది మంది ప్రజలు ఈ రోడ్డు ద్వారా ప్రయాణం సాగించాలి. కొద్దిపాటి వర్షం పడిన ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వాహనదారులు ప్రయాణించాల్సిన పరిస్థితి దాపరించింది. గత పాలకుల నిర్లక్ష్యంతో రోడ్డు పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. కావలి నుండి తుమ్మలపెంట వరకు సుమారు పది కిలోమీటర్ల మేర రోడ్డు గుంతలతో నిండి ఉండటంతో తీర ప్రాంత ప్రజలు ప్రయాణించాలంటే నరకయాతన పడేవారు. ఎంతోమంది ఈ రోడ్ లోనే ప్రమాదాల బారినపడి మరణించడం జరిగింది. అప్పటి శాసనసభ్యులుగా పనిచేసిన రామి రెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దృష్టికి తీర ప్రాంత ప్రజలు తీసుకువచ్చిన ఆయన పెడచెవి పెట్టడంతో రోడ్డు దుస్థితి ఘోరంగా మారింది. చివరకు తుమ్మలపెంట రోడ్డు ప్రమాదాలకు చిరునామాగా మారింది. ఆ రోడ్డుపై ప్రయాణించాలంటే వాహనదారులకు మృత్యువుతో స్వారీ చేయాల్సిన పరిస్థితి వచ్చేది. ఇలాంటి తరుణంలో తీర ప్రాంత ప్రజల కష్టాలను చూసి శాసనసభ్యులుగా గెలిస్తే తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం చేస్తానని కావ్య కృష్ణారెడ్డి హామీ ఇవ్వడం జరిగింది. గెలిచిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీను నెరవేర్చడానికి కంకణం కట్టుకున్నారు. అనుకున్నదే తడవుగా తుమ్మలపెంట రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. కాంట్రాక్టర్ తో మాట్లాడి రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయటానికి విశేష కృషి చేస్తున్నారు. కావలి అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషికి ప్రతిపక్ష పార్టీ నేతలు సైతం ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. కావలి అభివృద్ధి ధ్యేయంగా తొలి అడుగు వేసి తుమ్మలపెంట రోడ్డు నిర్మాణ పనులను శరవేగంగా చేపిస్తూ ప్రజల అభిమానాన్ని పొందుతున్నారు. మాటల ఎమ్మెల్యేని కాదు అని చేతల ఎమ్మెల్యేని అని చేసి నిరూపించుకుంటున్నారు. నూతన సంవత్సరం జనవరి మాసంలో తుమ్మలపెంట రోడ్డు నిర్మాణం పూర్తి చేసి తీర ప్రాంత ప్రజలకు కానుకగా ఇస్తానని ఎమ్మెల్యే కృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. అభివృద్ధి బాటలో కావలిని పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే పనితీరుపై ప్రజల్లో మంచి స్పందన వస్తుంది. త్వరలో తీర ప్రాంత ప్రజల అశలు నెరవేరబోతున్నాయని ఈపాటికే ప్రజల్లో చర్చలు నెలకొన్నాయి.

పండుగ వాతావరణంలో గ్రామసభలు

విశాలాంధ్ర-ముత్తుకూరు: ఈనెల 14వ తేదీ నుండి జరిగే గ్రామసభలు పండుగ వాతావరణంలో జరుగుతాయని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు శుక్రవారంపల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో, సర్వేపల్లి నియోజక వర్గంలోని వెంకటాచలం మండలం కసుమూరు పంచాయతీ పరిధిలోని తిప్ప మీద పల్లె గాంధీ గిరిజన కాలనీ నందు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లోని 13,326 గ్రామ పంచాయతీలలో పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాన్ని ఈనెల 14వ తారీకు నుంచి 20వ తారీకు వరకు ఒక పండుగ వాతావరణం నెలకొల్పే విధంగా గ్రామాలలో గ్రామ పంచాయతీల కి కేటాయించిన నిధులు గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరికి చేతిలో పని కల్పించే విధంగా ఈ యొక్క కార్యక్రమాన్ని వంద రోజులు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తూ గ్రామసభలను నిర్వహించి విజయవంతంగా గ్రామాల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీసుకున్న శాఖలో గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనలో భాగంగా ఉపాధి హామీకి కేటాయించిన ప్రతి రూపాయి కూడా గ్రామాల అభివృద్ధికి ఉపయోగపడాలి అవినీతి అక్రమాలకు చోటు లేకుండా నీతి నిజాయితీగా పరిపాలన కొనసాగాలి అనేటువంటి ఆలోచనతో గ్రామసభలను నిర్వహించడం తోపాటు ఆరు రోజులపాటు ఈ యొక్క కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఎన్డీఏ కూటమి విజయవంతంగా పండుగ వాతావరణం లో కొనసాగిచ్చే దానికి ప్రతి ఒక్కరు కూడా పాల్గొనాలని చెప్పి మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు గుమ్మి నేని వాణి భవానీ నాయుడు, మండల నాయకులు, సందారి శ్రీహరి, మండల టిడిపి నాయకులు, బుర్ర శ్రీను, సయ్యద్ అన్వర్ గాంధీ గిరిజన కాలనీ గిరిజనులు పాల్గొన్నారు.

సమైక్యత, క్రమశిక్షణలే ఆభరణాలు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: సమైక్యత క్రమ శిక్షణలే ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీకి ఆభరణా లని ఆ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల రామయ్య అన్నారు. శుక్రవారం ఉదయం కళాశాలలో ఎన్సిసి 34.(ఏ) బెటాలియన్‌కు చెందిన నాలుగు రకాలశిక్షణ కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో డాక్టర్ కంచర్ల రామయ్య మాట్లాడుతూ తమ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు విద్యతోపాటు కళలు, క్రీడలు, అన్నింటిలో మేటిగా తమ సత్తా చాటుతూ ఉన్నారని అదే క్రమంలో ఎన్సిసిలో కూడా వారు అగ్రభాగాన ఉండాలనే సదుద్దేశంతో 34 ఏ బెటాలియన్ ఎన్సిసిని తమ కళాశాలలో ఒక ప్రత్యేక శిక్షకుడిని ఏర్పాటు చేసి నడిపిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి బాధ్యులు మాట్లాడుతూ ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వారు ఎన్సిసి విద్యార్థులకు ట్రైనింగ్ నిమిత్తం అన్ని సౌకర్యాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా చక్కగా కల్పించారని సంతృప్తిని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల అధ్యాప కులు అధ్యాపకేతర సిబ్బంది ఎన్సిసి బాధ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు

విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కావలి : స్థానిక ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి నియోజకవర్గ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టాల కడలి నుండి విజయానికి నాంది పలికే పండగే విజయదశమి అని అన్నారు. మనం పూజించే ప్రతి దేవుడు విజయం సాధించిన రోజు విజయదశమి అని అన్నారు. మనందరి జీవితాల్లో విజయాలు రావాలని, ప్రతి ఇల్లు సుఖసంతోషాలతో ఉండాలని, చేపట్టిన ప్రతి పనిలో విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

అన్యాయాన్ని,అధర్మాన్ని వధించే పండుగ విజయ దశమి: షేక్ అబ్దుల్ అజీజ్

విశాలాంధ్ర బ్యూరో – నెల్లూరు : విజయదశమి పండుగను పురస్కరించుకుని నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నెల్లూరు జిల్లా ప్రజలకు విజయదశమి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ పండుగతో అందరి జీవితాల్లో ఉన్న సమస్యలు తొలగిపోయి, సుఖశాంతులతో నిండాలని ఆ భగవంతుడ్ని ప్రార్థిస్తున్నానన్నారు. పండుగలన్నీ మనకు ఎక్కడ అన్యాయం, అధర్మం, మోసం జరిగినా, వాటి పైన పోరాడటమే నేర్పుతున్నాయని అన్యాయాన్ని ఎదిరించడం ప్రతీ పౌరుడి బాధ్యతని అన్నారు.

పశువైద్య కేంద్రంలో వైద్యున్ని నియమిచాలి

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు పశు వైద్యకేంద్రంలో గత ఆరు నెలలుగా వైద్యుడులేక పశుపోషకులు తీవ్రఇబ్బందికి గురవుతున్నారని, వెంటనే పశువైద్యున్ని నియమించాలని గురువారం బోగోలు మండల వైసిపి కన్వినర్ మద్దిబోయిన వీరరఘు అధికారుకు విజ్ఞప్తిచేశారు. ఈ వైద్యశాల పరిధిలోనికి బోగోలు విశ్వనాథరావుపేట, నాగులవరం, జక్కపల్లిగూడూరు, ఏబి కండ్రిక, ఎస్టీవి కండ్రిక తదితర గ్రామ పంచాయతీలో సుమారుగా రెండువేలకు పైబడి మూగజీవాలు ఉన్నప్పటికీ వైద్య సదుపాయాలు అందించుటకు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో పాడిపశువులు, మూగజీవాలు అనేక రకాల వ్యాధులతో మృత్యువాత పడటం జరుగుతుందని, ముఖ్యంగా పాడి పరిశ్రమ మీద ఆధారపడినటువంటి రైతులు పాడిపశువులు చనిపోవడంతో తీవ్రంగా నష్టపోవడం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బోగోలు పశు వైద్యకేంద్రంలో పశు వైద్యుని నియమించి రైతులను ఆదుకోవాలని కోరారు.

శ్రీ రాజరాజేశ్వరీ అవతారంలో శ్రీ మహాలక్ష్మమ్మ

విశాలాంధ్ర-రాపూరు : రాపూరు మశీదుపేట గ్రామంలో వెలసియున్న శ్రీ మహాలక్ష్మమ్మ దేవస్థానంలో దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మ వారు రాజరాజేశ్వరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం అమ్మవారికి వివిధ జలాలు, ఆవుపాలు, తేనె, పంచదార, పంచామృత అభిషేకాలు ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులు నెత్రానందంగా దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం అమ్మవారికి ఎర్రని పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఉభయ కర్తలుగా తూమాటి శ్రీనివాసులు రెడ్డి దంపతులు వ్యవహరించారు.

శ్రీ దుర్గాదేవి దేవి అలంకరణలో శ్రీ కలువాయమ్మ

విశాలాంధ్ర-కలువాయి: మండలకేంద్రంలోని కలువాయమ్మ తల్లి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు గురువారం శ్రీ కలువాయమ్మ తల్లి శ్రీ దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శ్రీ దుర్గాదేవి అలంకారం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన గ్రామస్తులకు, భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారు ఆశీస్సులు పొందారు. కోలాటం, భజన కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భజన భక్తులు, మహిళలు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రేపు పోలేరమ్మ దేవస్థానంలో పొంగళ్ళు

విశాలాంధ్ర-కావలి రూరల్: కావలి మండలం సిరిపురం గ్రామంలో కొలువుతీరిన శ్రీ పోలేరమ్మ తల్లి దేవస్థానంలో నూతన దేవాలయ జీర్ణోద్ధరణ జరిపిన సందర్భంగా ఈనెల 13వ తేదీన పోలేరమ్మ దేవాలయంలో గ్రామ పొంగళ్ళు జరుగుతాయని ఆ దేవస్థానం భక్త బృందం ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా శనివారం విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి అభిషేకము మహాగణపతి పూజ పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భక్తులందరూ విరివిగా పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించి పోలేరమ్మ తల్లికి పొంగళ్ళు పెట్టుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృప కటాక్షాలకు పాత్రులు కాగలరని దేవస్థానం భక్త బృందం కోరారు.

వివాహం వేడుకలలో ఎంఎల్‌సి మేరిగ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని సిద్ధవరం గ్రామంలో శుక్రవారం వైఎస్సార్ సిపి నాయకులు కయ్యూరు పరంధామ రెడ్డి కుమారుడు కయ్యూరు వెంకట సునీల్ కుమార్ రెడ్డి వివాహానికి హాజరై వధువరులను అశీర్వదిం చిన స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వీరితో పాటు రాపూరు మండల వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచలరెడ్డి, రాపూర్ మండల జెసిఎస్ ఇంచార్జీ లక్ష్మీ నారాయణ రెడ్డి, కలపాటి మధుసూదన్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, రామిరెడ్డి, కేత సుబ్బారెడ్డి, సంజీవరెడ్డి, ప్రకాష్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, రేపూరు వరబాబు తది తరులు పాల్గొన్నారు.

నేడు జీ తెలుగు అవార్డ్స్ ప్రదానోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నిరంతరం ప్రేక్షకులకు వినోదం అందిస్తూ విజయవంతంగా కొనసాగుతున్న ఛానల్ జీ తెలుగు. ఎదురులేని ప్రయాణంలో ఛానల్ ఉన్నతికి తమ వంతు కృషి చేస్తున్న ప్రతిభావంతులైన నటీనటులు, కళాకారులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు అందరినీ గౌరవిస్తూ అందించే సత్కారమే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ ప్రతిష్ఠాత్మకజీ తెలుగు కుటుంబ అవార్డులను అందుకుని మరింత ఉత్సాహంతో ముందుకు సాగాలని నటీనటులను ప్రోత్సహిస్తుంది. ప్రతి ఏటా ఘనంగా జరిగే జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ వేడుక ఈ సంవత్సరం మరింత వైభవంగా జరిగింది. జీ తెలుగు తారలు, టాలీవుడ్ ప్రముఖులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమ మొదటి భాగం అక్టోబర్ 12 సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో తప్పక చూడండి! టాలీవుడ్ ప్రముఖులు, బుల్లితెర నటీనటులతో సందడిగా సాగిన జీ తెలుగు కుటుంబం అవార్డ్స్ 2024 పార్ట్1 కార్యక్రమానికి ఎనర్జిటిక్ జోడీ రవి- లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. జీ తెలుగు సీరియల్స్ కుటుంబాలన్నీ కలగలసి ఊరేగింపుతో ఘనంగా మొదలైన కార్యక్రమం అద్భుత ప్రదర్శనలు, అనుభవాలు, భావోద్వేగాల సమాహారంగా సాగుతుంది. ఇక, జీ తెలుగు పాపులర్ సీరియల్స్ పడమటి సంధ్యారాగం, నిండు నూరేళ్ల సావాసం నటీనటులుఆడే ఫజిల్ గేమ్ ఆద్యంతం ఉత్కంఠరేకెత్తిస్తుంది. టాలీవుడ్ సీనియర్ నటీనటులు భాను చందర్, అర్చన ఈకార్యక్రమానికి హాజరై తవ ఎఅనుభవాలను పంచుకుని నవ్వులు పూయించారు. ఈ వేడుకకు మెగాబ్రదర్ నాగబాబు ముఖ్య అతిథిగా హాజరై జీ తెలుగుతో తన అనుబంధాన్ని పంచుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్లో చోటు దక్కించుకున్న సందర్భంగా డ్రామా జూనియర్స్ చిన్నారుల ప్రత్యేక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంటుంది. సీనియర్ నటీమణులు అన్నపూర్ణమ్మ, వై.విజయ సీరియల్ కోడళ్లతో చేసే సంభాషణ కడుపుబ్బా నవ్విస్తుంది. అద్భుతమైన ప్రదర్శనలతో వినోదంగా సాగే ఈ కార్యక్రమం జీ తెలుగు కుటుంబం అవార్డ్స్2024 కార్యక్రమాన్ని చూడాలన్నారు.

అమరా వేదగిరికి జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-కావలి: రావులకొల్లు బాలకృష్ణ కావలి పట్టణం ఆర్యవైశ్యులలో అగ్రగణ్యులు శ్రీ వాసవి మాత కటాక్షం పొందిన శ్రీ అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్తా జన్మదినోత్సవం సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలసి దుస్సాలువతో సత్కరించి, మొక్కను బహూకరించి మద్దూరుపాడు మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నేడు సాయి బాబా మహా సమాధి వేడుకలు

విశాలాంధ్ర - దగదర్తి : అల్లూరుపేట లోని శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శనివారం విజయదశమి పర్వదినం సందర్భంగా బాబా వారి మహా సమాధి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని అల్లూరు పేటలోని శ్రీ షిరిడి సాయి సేవా సమితి సభ్యులు తెలిపారు. ఉదయం 6 గంటలకు బాబా వారి కాగడ హారతి, తదుపరి అభిషేకము, మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్న హారతి, తదుపరి అన్న ప్రసాద వితరణ, మధ్యాహ్నం రెండున్నర గంటలకు బాబా వారు మహాసమాధి చెందిన సమయం కావున తొమ్మిది నిమిషములు మౌనం పాటించి తదుపరి బాబా వారికి పుష్పాభిషేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరిగి సాయంత్రం 6 గంటలకు సంధ్యా హారతి, 8 గంటలకు పల్లకి సేవ, 8-30 గంటలకు శేజ్ హారతి, పవళింపు సేవ, ఉంటుందని తెలిపారు. భక్తాదులు, సాయిబంధువులు విజయదశమినాడు మందిరంలో జరిగేటటు వంటి విజయదశమి వేడుకల్లో పాల్గొని బాబా వారిని దర్శించి తీం ప్రసాదాలు స్వీకరించి బాబా వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

ఏపీకి నిధులు విడుదల చేసిన కేంద్ర : బోలా శీను



విశాలాంధ్ర -మనుబోలు: ఏపీకి రూ.100 కోట్లను విడుదల చేసిన కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పిందని బిజెపి జిల్లా నేత బోలా శీను తెలిపారు .2027లో జరిగే గోదావరి పుష్కరాల కోసం రూ.100 కోట్ల నిధులను విడుదల చేసింది. పుష్కరాల నేపథ్యంలో అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా తూర్పుగోదావరి జిల్లాకు ఈ రూ.100 కోట్లను కేటాయించారు. దీంతో రాష్ట్రంలోని పర్యాటక శాఖ అధికారులు పుష్కరాల పనులను త్వరలోనే ప్రారంభించనున్నారు.

మొక్కలు నాటేందుకు

సంయుక్త సేవా సంస్థ శ్రీకారం

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణంలో ఉన్న సంయుక్త సేవా సంస్థ బాధ్యులు ఆధ్వర్యంలో 2 వేల మొక్కలు నాటేందుకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. మొదటి విడతగా కావలి పట్టణం బాపూజీ నగర్లోని కమ్యూనిటీ సెంటర్ నందు 14 మొక్కలు నాటి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బుర్లా రఘుకుమార్ రెడ్డి, విశ్రాంత లెక్చరర్ ఎంవిఎస్ ప్రసాద రావు, శ్రీ మేథ జూనియర్ కళాశాల డైరెక్టర్ పి జానకి రామ్, బి కె చలపతిరావు బిసిబి హెచ్ నెంబర్ 2 కావలి వార్డెన్ బి కె.చలపతిరావు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రుద్రకోట ప్రధానోపాధ్యాయులు పాశం శ్రీనివాసులు, జి సుబ్బరామిరెడ్డి, వి ఎన్ రెడ్డి, మరియు సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ బాధ్యులు మాట్లాడుతూ గతంలో సంస్థ ద్వారా 1600 మొక్కలు పైగా నాటడం జరిగిందన్నారు. ప్రస్తుతం మరో 2000 వేల మొక్కలు నాటేందుకు శుక్రవారం శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతోందని దీనికి దాతల నుంచి మొక్కల రూపంలో సహాయం కోరుతూ ఉన్నామని తెలిపారు.

కైలాస నాగేశ్వరునికి కామాక్షి దేవికి పల్లకి సేవ

విశాలాంధ్ర- ముత్తుకూరు: శ్రీ కైలాస నాగేశ్వరునికి, కామాక్షి దేవికి శుక్రవారం పల్లకి సేవ నిర్వహించినట్లు ఆలయ వంశ పారంపర్య ప్రధాన అర్చకులు కొత్తపల్లి రమేష్ కుమార్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి నవరాత్రులలో భాగంగా బ్రహ్మదేవం లోని శ్రీ కైలాస నాగేశ్వర స్వామి కామాక్షి దేవాలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ఐదు రోజులపాటు పల్లకి సేవలను కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహర్నవమి సందర్భంగా ప్రత్యేక అర్చనలు చేయడం కాకుండా ప్రసాదాలను కూడా ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఈ తొమ్మిది రోజులపాటు తమ సహాయ సహకారాలు అందించడం వల్లే ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలిపారు.

ప్రభుత్వ విద్యను కార్పొరేట్లకు తాకట్టు పెట్టడం సరికాదు ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రామచంద్రారెడ్డి భవన్లో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సమావేశంలో నెల్లూరు జిల్లా కార్యదర్శి మెండా శ్రీహర్ష మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు నీట్,ఐఐటి ఉచితంగా శిక్షణ నారాయణ విద్యాసంస్థ ద్వారా ఇస్తున్నామని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డ్ తెలియజేసింది. దీన్ని ఎస్ఎఫ్ఐ పూర్తిగా వ్యతిరేకిస్తా ఉందని తెలియజేశారు. నారాయణ విద్యాసంస్థల్లో శిక్షణ ఇవ్వడంఅంటే ఇంటర్ బోర్డును ప్రైవేటు పరం చేయడానికి చేస్తున్న ప్రయత్నం అని అన్నారు. ఇప్పటికే నెల్లూరు జిల్లాలోని ఏడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నటువంటి దాదాపు 250 మంది విద్యార్థులకు ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించి 40 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. ప్రభుత్వ కళాశాలలో చదువుతున్న విద్యార్థులను కోచింగ్పేరుతో కార్పొరేట్ విద్యా సంస్థలకు పంపించడం రాష్ట్ర ప్రభుత్వానికే అత్యంత సిగ్గుచేటు రాష్ట్ర ప్రభుత్వానికి నిజంగా విద్యార్థుల భవిష్యత్తు మీద బాధ్యత ఉంటే విద్యార్థుల మీద ప్రేమ ఉంటే జిల్లాలో ఏదో ఒక ప్రభుత్వ కాలేజీలో సెంటర్ ఏర్పాటుచేసి నిష్ణావతులైనటువంటి ప్రభుత్వ లెక్చరర్లతో నీట్ ఐఐటి కోచింగ్ ఇప్పించండి. అలానే రాష్ట్రంలో ఉన్నటు వంటి ప్రభుత్వ జూనియర్కళాశాలలో గతంలో మధ్యాహ్న భోజన పథకం ఉన్నప్పుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో1000 నుండి1500 మందిపైన విద్యార్థులు ఉండేవాళ్ళు కానీ ఎప్పుడైతే మధ్యాహ్నం భోజన పథకం తీసేశాక జిల్లాలో నియోజకవర్గాల్లో దూర ప్రాంతాల నుండి కాలేజీకి వచ్చి మధ్యాహ్న అక్కడే భోజనం చేసుకునే పేద విద్యార్థులు పథకం వల్ల అత్యధికంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రాపోర్టు పెరిగిపోయిన ఇప్పుడు కేవలం300 నుండి 400 వరకు సంఖ్య చదువుతున్నారు. వెంటనే ఏదైతే ఐఐటి నీట్ కోచింగ్ను కార్పొరేట్విద్యాసంస్థలైనటువంటి నారాయణకి అప్పగించే ప్రయత్నం విరమించుకోవాలన్నారు. ప్రభుత్వ జూనియర్కళాశాలలో మిడ్ డే మీల్స్ పథకాన్ని ప్రవేశపెట్టాల అని సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

హెూం మంత్రిని కలిసిన జనసేన నియోజకవర్గం ఇంచార్జ్

విశాలాంధ్ర-కావలి : ఆంధ్రప్రదేశ్ హెూమ్ మినిష్టర్ వంగలపూడి అనితని విజయవాడలో వారి స్వగృహములో శుక్రవారం కావలి నియోజక వర్గ జనసేన ఇంచార్జ్ అలహరి సుధాకర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్పగుచ్చం అందజేసి దుస్సాలువా కప్పి సత్కరించారు. ఇండోర్ ప్లాంట్ను అందజేశారు. అనంతరం హెూం మంత్రితో కావలి నియోజకవర్గ వివరాలు గురించి చర్చించారు. కావలి నియోజక వర్గంలో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు గురించి మంత్రితో మాట్లాడారు.

వెంకటేశ్వరస్వామి సేవలో మంత్రి నారాయణ దంపతులు

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : నెల్లూరులోని మంత్రి నివాసం వద్ద ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి వారిని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఆయన సతీమణి రమాదేవిలు దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అర్చకులు పొంగూరు దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పొంగూరు నారాయణ, రమాదేవి శ్రీవెంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ప్రజలందరిపై గోవిందుని ఆశీస్సులు, దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలకు విజయదశమి ఆదాల శుభాకాంక్షలు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : దుర్గాష్టమి, మహర్నవమి, విజయదశమి పండుగలను పురస్కరించుకుని జిల్లా ప్రజలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు నెల్లూరు జిల్లా పార్లమెంట్ పరిశీలకులు ఆదాల ప్రభాకర్ రెడ్డిదసరా శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, చెడుపై మంచి, దుష్ట శక్తులపై దైవశక్తుల విజయానికి ప్రతీకగా జరుపుకునే పండగే విజయదశమి అని ఆయన తెలిపారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా, ఎంత శక్తి మంతమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఆజగన్మాత ఆశీస్సులతో జిల్లా ప్రజలంతా సుఖ శాంతులతో, సిరిసంపదలతో తులతూగాలని, అమ్మవారి ,ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మాజీ ఎంపీ ఆదాల ప్రభాకర్రెడ్డి ఒక ప్రకటనలో ఆకాంక్షించారు.

అంకళామ్మను దర్శించుకున్న పాపకన్ను

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలంలోని వేపినాపి సమీపంలోని పొతుకొండ పై వెలసి యున్న శ్రీ అంకాళమ్మ శరన్నవరాత్రి మహెూత్స వా లలోవ్యవస్థాపక ధర్మకర్తలైన పాప కన్ను కుటుంబ సభ్యులు పర్యవేక్షణలో కుటుంబ సభ్యులైన పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి, పాపకన్ను మధు సూధన రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో జరుగుతున్న శరన్నవ రాత్రి మహెూత్సవాల్లో 9 వ రోజు శుక్రవారం మ హిషాసుర మర్దిని అవతారంలో అంకాళమ్మ దేవి భక్తులకు దర్శన మిచ్చారు. శుక్రవారం అమ్మవారిని తిరుపతి జిల్లా వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, ఎంఎల్ సి మెరిగ మొరళీ ధర్, మండల నాయకులు మండల సీనియర్ వైఎస్ఆర్ సిపి నాయకులు మాజీ ఎఎంసి చెర్మన్ పాప కన్ను మధుసూదన్ రెడ్డి, మండల వైస్ ఎంపిపి పోలంరెడ్డి పెంచలరెడ్డి, వీరబాబు,నాయకులు కలిసి మహిషాసురమర్ధిని అవతారంలోని అంకళామ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు.

ప్రజలపై అమ్మవారి ఆశీసులు ఉండాలి

: వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నమే విజయదశమి అని, ఈ పర్వదినం సందర్భంగా ప్రతి ఇంట్లో సుఖశాంతులు వెల్లివిరియాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దంపతులు ఆకాంక్షించారు. శనివారం దసరా సందర్భంగా జిల్లా ప్రజలకు వేమిరెడ్డి దంపతులు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిషాసురుడు అనే రాక్షసుడిపై దుర్గా దేవి సాధించిన విజయానికి, రావణుడిపై శ్రీరామ చంద్రుడు సాధించిన విజయానికి ప్రతీకగా ఈ దసరా జరుపుకొంటారన్నారు. అడ్డంకులను అధిగమించే శక్తిని, ధర్మ మార్గాన్ని అనుసరించే ధైర్యాన్ని, ఆరోగ్యాన్ని, శ్రేయస్సును అందించాలని ఆకాంక్షించారు. మనం చేపట్టే ప్రతి పని విజయవంతం అయ్యేలా అమ్మవారి ఆశీసులు ఉండాలని కోరారు.

విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి పర్వ దినాన్ని ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆయన అన్నారు. దుష్ట శిక్షణకు అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారం ఎత్తిందని, చెడుపై మంచి సాధించిన విజయానికి విజయదశమి పర్వదినాన్ని ప్రజలు జరుపుకుంటారని అన్నారు. అమ్మవారి అనుగ్రహంతో కందుకూరు నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.

మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ఉదయగిరి: మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి మూలే పద్మజా వినయ్ రెడ్డి. శుక్రవారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం లోని ఆయన అతిథి భవనంలో ఆయన మాట్లాడుతూ ముందుగా మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుర్గామాత, శ్రీరాముని ఆశీస్సులతో చేపట్టే ప్రతి పనిలో విజయం సాధించాలని మనసారా కోరుకుంటున్నామరు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి పండుగ అని, ఈ విజయదశమి మీ జీవితంలో ఆశ, ధైర్యం, శక్తి నింపాలన్నారు.

మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల. వీరాస్వామి అన్నారు. ఈ దసరా మీ జీవితాల్లో విజయదుందిభీ మోగించాలని, ఆ దుర్గామాత కటాక్షం ప్రజలపై ఎల్లవేళలా అందరిపై ఉండాలని కోరుకుంటూ వలేటివారిపాలెం ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.

అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'

టొయోటా కిర్లోస్కర్ మోటార్

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికెఎం) శుక్రవారం అర్బన్ క్రూయిజర్ హైరైడర్ 'ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్'ని పరిచయం చేసింది, ఇందులో ప్రత్యేకమైన టొయోటా జెన్యూన్ యాక్సెసరీస్ (టిజిఏ) ప్యాకేజ్లు ఉన్నాయి. 2022లో విడుదల అయినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ దాని అత్యాధునిక సాంకేతికత, డైనమిక్ పనితీరు, అత్యుత్తమ ఇంధన సామర్థ్యంతో దేశవ్యాప్తంగా వినియోగదారుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.ఈ సందర్భంగా టొయోటా కిర్లోస్కర్ మోటార్, సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ శబరి మనోహర్ మాట్లాడుతూ "2022లో విడుదల చేసినప్పటి నుండి, అర్బన్ క్రూయిజర్ హైరైడర్ స్థిరమైన మొబిలిటీని అందించడంలో టికెఎం యొక్క నిబద్ధతకు చిహ్నంగా ఉంది. అధిక కస్టమర్ సంతృప్తితో అపూర్వమైన ప్రజాదరణను పొందింది. పెరుగుతున్న డిమాండ్ మరియు సానుకూల ఆదరణ మా ఆఫర్లను నిరంతరం మెరుగుపరచడానికి మమ్మల్ని ప్రోత్సహించాయి. ప్రత్యేకమైన టిజిఎ ప్యాకేజీని కలిగి ఉన్న అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ పరిచయంతో, మేము మా కస్టమర్లకు మరింత వ్యక్తిగతీకరించిన, ప్రీమియం డ్రైవింగ్ అనుభవాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.ఈ ప్రత్యేక ఆవిష్కరణలో భాగంగా, 31 అక్టోబర్ 2024 వరకు భారతదేశం లోని డీలర్షిప్లలో అందుబాటులో ఉంచబడిన అర్బన్ క్రూయిజర్ హైరైడర్ ఫెస్టివల్ లిమిటెడ్ ఎడిషన్ను ఎంచుకునే కస్టమర్ల కోసం రూ. 50,817 విలువైన కాంప్లిమెంటరీ ప్యాకేజీని టికెఎం అందిస్తోంది.అన్ని టొయోటా డీలర్ షిప్లలో బుకింగ్లు తెరిచి ఉన్నాయి. వినియోగదారులు కారును ఆన్లైన్లో బుక్ చేసుకోవచ్చు ttps://www.toyotabharat.com/online-booking/ లేదా వారి సమీప టొయోటా డీలర్షిప్ని సందర్శించాలని కోరారు.

జయహెూ దుర్గా భవానీ

విశాలాంధ్ర-కావలి: కావలిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పట్టణంలోని వడ్డిపాలెంలో ఉన్న కనకదుర్గా భవానీ ఆలయంలో అమ్మవారిని దర్శించుకు నేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారు. శరన్నవరాత్రి మహెూత్స వాలలో శనివారం దసరా పండుగా రోజు ఎలాంటి ఆటంకాలు లేకుండా భక్తులు దుర్గమ్మను భక్తులు దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. కావలి పట్టణంలోని బృందావనం కాలనీలో జరుగుతున్న శ్రీ వేంటేశ్వర స్వామి బ్రహ్మెూత్సవాలు అంగరంగ వైభవంగా జరిగింది.